


https://epaper.agranetha.com

RNI NO : TELTEL/2015/66279



# అగ్రనేత

తెలుగు దినపత్రిక

Telugu Daily


ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ సంపుటి : 09 సంచిక : 132 పేజీలు : 6 వెల: రూ : 2 శుక్రవారం, 19 జులై 2024


# రైతు రుణమాఫీ నిధులు విడుదల




అగ్రనేత న్యూస్ : తెలంగాణలో రైతు రుణమాఫీ నిధులు విడుదల చేసింది ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం ఏర్పాటు చేశారు అధికారులు. ఈ కార్యక్రమంలో మంత్రులు, బ్యాంకర్ల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ రుణమాఫీ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత వహించారు. మొదటి విడతలో 11.42 లక్షల మంది రైతులకు రూ. 7 వేల కోట్లు జమచేయనున్నట్లు తెలిపారు. సచివాలయం నుంచి నేరుగా రైతులతో మాట్లాడారు సీఎం రేవంత్ రెడ్డి. ముందుగా ఒక రైతుతో మాట్లాడిన తరువాతనే బటన్ నొక్కి రుణమాఫీ నిధులు విడుదల చేశారు. ఈ నెలాఖరులో రెండో విడత, వచ్చే నెల మొదటి వారంలో మూడో విడత నిధులు విడుదల చేస్తామన్నారు. రుణమాఫీ నిధులు రైతుల ఖాతాల్లోకి కాకుండా ఇతర ఖాతాల్లోకి మళ్లించకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుంచి రైతులతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. ఎన్నికల సమయంలో సోనియా గాంధీ ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నట్లు తెలిపారు. రైతులతో ఎంత పొలం ఉందని, అప్పు ఎంత తీసుకున్నారని లచ్చమ్మ అనే మహిళా రైతును అడిగి తెలుసుకున్నారు. ఈరోజు సాయంత్రంలోపు తన మొత్తం రుణం మాఫీ అవుతుందని హామీ ఇచ్చారు. తాను ఎల్లుండి ఢిల్లీకి వెళ్తున్నానని.. సోనియా గాంధీకి ఏమని చెప్పాలని వీడియోకాన్ఫిడెన్స్ ద్వారా అడిగారు. వెంటనే మహిళారైతు ధన్యవాదాలు తెలుపమని చెప్పారు. ఇదిలా ఉంటే స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు రైతులతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు.

# తెలంగాణ బడ్జెట్ సమావేశాలకు గ్రీన్ సిగ్నల్.



అగ్రనేత న్యూస్ : తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని అసెంబ్లీ సెక్రటరీ అధికారికంగా వెలువరించారు. తెలంగాణలో బడ్జెట్ సమావేశాలకు డేట్ ఫిక్స్ చేశారు. ఈనెల 25న తెలంగాణ బడ్జెట్ ప్రవేశపట్టనున్నారు ఆర్థికమంత్రి భట్టివిక్రమార్క. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేశారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అమలుతో పాటూ పాలనపై కూడా ఫోకస్ పెట్టింది. అయితే ప్రతిపక్షాలు కూడా ఈసారి తమ స్వరాన్ని బలంగా వినిపించేందకు సిద్దమైనట్లు సమాచారం. ఇప్పటికే కాంగ్రెపార్టీలోకి చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని పట్టుబడుతోంది ఆ పార్టీ. దీనిపై సభలో తీవ్రంగా చర్చిస్తామంటున్నాయి ప్రతిపక్షాలు. అయితే జూలై 23 మంగళవారం ఉదయం 11 గంటల నుండి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగా, 24న శాసనమండలి సమావేశాలు ప్రారంభం అవుతాయని స్పష్టం చేశారు. ఈ సారి సభలో రైతు భరోసా పథకంపై చర్చతో పాటు, జాబ్ కాలెండర్, రైతు రుణమాఫీ విడుదల చేయటం వంటి అంశాలపై కూడా చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మూడవ సెషన్స్ జరగనున్నట్లు కూడా ఈ అధికారిక నోటిఫికేషన్లో వెలువరించింది. గతంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన అరోగ్య పరిస్థితుల దృష్ట్యా సమావేశాలకు హాజరుకాలేకపోయారు. ఈసారి అయినా సభాసమరానికి సిద్దంగా ఉన్నారా లేదా అనేది అందరిలో ఉత్కంఠ నెలకొంది.

# 5 రోజుల్లో ఏడోవిడత గ్రీన్ ఇండియా ఛాలెంజ్.





హైదరాబాద్ : ఏడో విడత గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమాన్ని మరో ఐదు రోజుల్లో ప్రారంభించనున్నట్టు రాజ్యసభ మాజీ సభ్యుడు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త సంతోష్‌కుమార్ తెలిపారు. భారతదేశాన్ని హరితమయంగా మార్చేందుకు 'హర హైతో భారా హై- గ్రీన్ ఇండియా చాలెంజ్'లో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. భూమిని చల్లగా ఉంచేందుకు, జీవజాతుల ప్రాణాలను కాపాడేందుకు సమిష్టిగా మొక్కలు నాటేందుకు ప్రజలంతా సిద్ధం కావాలని గురువారం ఎక్స్ వేదికగా పిలుపునిచ్చారు. వాతావరణ సమత్యులత, జీవజాతుల ప్రాణాలను రక్షించడంలో పచ్చదనం పాత్రను గుర్తించడంలో భాగంగా 'హర హైతో భారా హై- గ్రీన్ ఇండియా ఛాలెంజ్' ఉద్యమం పుట్టిందని గుర్తుచేశారు. మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో వాతావరణ మార్పు, వాయు కాలుష్యాన్ని ఎదుర్కోనేందుకు మొక్కలు నాటి మానవాళికి మంచి భవిష్యత్తు అందించమే లక్ష్యంగా పచ్చదనానికి కృషిచేస్తున్నట్టు పేర్కొన్నారు. ఏడో విడత గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మాజీ రాజ్యసభ సభ్యులు, హీరో చిరంజీవి, నటుడు ప్రభాస్‌కు సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు.


# అత్యంత భారీ వర్షాలు..

## ఈ జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ



తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ పేర్కొంది. ఈ మేరకు మూడురోజుల పాటు పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. పశ్చిమ మధ్య ఆనుకొని ఉన్న వాయువ్య బంగాళాఖాతం పరిసరాల్లో ఉన్న అల్పపీడనం సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని తెలిపింది. అలాగే, వాయువ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడిందని.. రాబోయే రెండుమూడు రోజుల్లో బలపడి వాయువ దిశగా ఒడిశా తీరం వైపు కదిలే అవకాశం ఉందని పేర్కొంది. ఇక తెలంగాణలో గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. కరీంనగర్ పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. శుక్రవారం నుంచి శనివారం వరకు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ అయ్యింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, హన్మకొండ, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది వాతావరణశాఖ. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలకు రెడ్ అలెర్ట్.. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

# నీట్-యూజీపై ఎన్‌టీఏకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు..!




నీట్-యూజీ 2024 ప్రశ్నాపత్రాల లీక్, పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు సాధించిన మార్కులను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది. అయితే, విద్యార్థుల గుర్తింపును గోప్యంగా ఉంచాలని సూచించింది. విద్యార్థుల గుర్తింపును గోప్యంగా ఉంచాలని.. పరీక్షా కేంద్రం, నగరాల వారీగా ఫలితాలను వెల్లడించాలని చెప్పింది. కేసు విచారణను ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్షలపై దాఖలైన పిటిషన్లపై సీజేఐ చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారించింది. విచారణ సందర్భంగా విస్తృత స్థాయిలో పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని గుర్తిస్తేనే రీటెస్ట్‌కు ఆదేశించగలమని స్పష్టం చేసింది. పిటిషనర్లకు వచ్చిన కనీస మార్కులపై సమాచారం ఇవ్వాలని కేంద్రాన్ని ఆదేశించింది. సొలిసిటర్ జనరల్ వెల్లడించిన వివరాల ప్రకారం.. 131 మంది విద్యార్థులు మాత్రమే రీటెస్ట్ కోరుతున్నారని.. సామాజిక పరిణామాల దృష్ట్యా నీట్ పరీక్షకు సంబంధించిన పిటిషన్ల విచారణకు తాము ప్రాధాన్యం ఇస్తామని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో కోర్టు నుంచి చివరకు ఎలాంటి తీర్పు వస్తుందోనని లక్షలాది మంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. పిటిషనర్లు, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నుంచి మరింత సమాచారాన్ని అడిగారు. మెడికల్ సీట్లు ఎన్ని ఉన్నాయి? పిటిషన్లు వేసిన విద్యార్థులు పొందిన కనీస మార్కులు ఎన్ని? అసలు ఎంతమంది విద్యార్థులు కోర్టును ఆశ్రయించారు? అంటూ సీజేఐ ప్రశ్నించారు. పరీక్ష రాసిన 23లక్షల మందిలో లక్ష మంది మాత్రమే వైద్య కళాశాలల్లో ప్రవేశం పొందుతారని. విస్తృతస్థాయిలో పేపర్ లీక్ జరిగిందని తేలితే రీ టెస్ట్ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం సీబీఐ విచారణ జరుగుతుందోని.. దర్యాప్తు సంస్థ వెల్లడించిన వివరాలు బయటపెడితే దర్యాప్తుపై ప్రభావం పడుతుందని అభిప్రాయపడ్డారు.

# మొహర్రం వేడుకలలో పరమేశ్వర్ రెడ్డి








-ఓల్డ్ రామంతాపూర్, ఉప్పల్ భరత్ నగర్ లో పీర్లకు దట్టీల సమర్పణ

రామంతాపూర్, జూలై 18 ( అగ్రనేత ): త్యాగానికి ప్రతీక మొహర్రం అని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. మొహర్రం సందర్భంగా ఓల్డ్ రామంతాపూర్, ఉప్పల్ భరత్ నగర్ లో పీర్లకు దట్టీలు కట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీర్ల పండుగ మతసామరస్యానికి ప్రత్యేకంగా నిలిచే పండుగని హిందూ ముస్లింలు సోదర భావంతో అత్యంత వైభవంగా జరుపుకుంటారన్నారు. ప్రేమ, త్యాగం, శాంతి సందేశాన్ని తెలిపే మొహర్రం ప్రపంచ మానవాళికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమం లో తోఫిక్ ,రఫీక్ ,ముస్తాక్ ,ఉపేందర్ రెడ్డి ,నామ్ రాజీ రెడ్డి ,సతీష్ గౌడ్ ,తైసీన్ ,జంగయ్య ,ముత్యాల బాబు ,అలీమ్ ,బిక్షపతి పాల్గొన్నారు

# ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ లకు సెక్టార్ ల కేటాయింపు




ఉప్పల్, జూలై 18( అగ్రనేత ): ఉప్పల్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా బదిలీ పై వచ్చిన ఎస్ఐలకు సెక్టార్లను సీఐ ఎలక్షన్ రెడ్డి కేటాయించారు. క్రైమ్ రఘురాముడు, సెక్టార్- 1 బుగ్గయ్య, వెంకట్ రెడ్డి నగర్, సెక్టార్- 2 మాధవరెడ్డి రామంతపూర్, సెక్టార్- 3 భగాయత్ కోటేశ్వరరావు, సెక్టార్ -4 చిరంజీవి, స్వ-రూప్ నగర్, సెక్టార్ -5 మధు చిల్కా నగర్, సెక్టార్-6 నరేందర్, ఉప్పల్ క్రికెట్ స్టేడియం ప్రాంతాలను కేటాయించారు. ఈ సందర్భంగా సిఐ ఎలక్షన్ రెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలతో సమన్వయంతో మెలగాలని సూచించారు.

# రైతు రుణమాఫీ పై మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు: జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి



మల్కాజిగిరి జిల్లా, జూలై 18 (అగ్రనేత ): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట నిలుపుకొని గురువారం సచివాలయంలో మొదటి విడత రైతు రుణమాఫీని విడుదల చేయడం పట్ల మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా నెరవేరుస్తుందన్నారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి రైతుల ఖాతాల్లో నగదును జమ చేశారని, 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6098 కోట్లు జమ చేసే రైతుల కుటుంబాల్లో ఆనందం నింపారని పేర్కొన్నారు.ఆరు గ్యారంటీలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, నూతన ఆర్టీసీ బస్సుల కొనుగోలు, గ్రామ పంచాయతీ మల్టి పర్పస్ కార్మికుల పెండింగ్ వేతనాలు, ఉద్యోగుల పదవీ విరమణలు, అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షల రూపాయలు, ఆయాలకు ఒక లక్ష రూపా-యలు ఇచ్చి పదవీ విరమణ ఇవ్వడం, నిరుద్యోగులు ఎదురుచూస్తున్న ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల (జాబ్ క్యాలండర్) కు రేయింబవళు ) శక్తి వంచన లేకుండా ప్రజా పాలన చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి కి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# చిల్కానగర్ డివిజన్ ని నెంబర్ వన్ డివిజన్ గా తీర్చిదిద్దడమే ధ్యేయం : కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్







చిలుకానగర్, జూలై 18 ( అగ్రనేత ): చిల్కానగర్ డివిజన్లోని బలేందర్ షాపు నవోదయ కమ్యూనిటీ హాల్ వద్ద వేస్తున్న కొత్త ఎలక్ట్రికల్ పోల్స్ పనులను గురువారం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ చిలుకానగర్ డివిజన్ ను నెంబర్ వన్ డివిజన్ గా తీర్చిదిద్దేందుకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. గత నెల జూన్ లో కొత్త ట్రాన్స్ఫార్మర్ వేసిన సందర్భంగా చిలుకా నగర్ గుట్ట పైన ఉన్న ప్రజలు కార్పొరేటర్ కి ఎలక్ట్రికల్ పోల్స్ బాగా వంగిపోయి విరిగిపోయే దశలో ఉన్న విషయాన్ని తెలియజేశారు.వెంటనే విద్యుత్ శాఖ ఏఈ నిఖిల్ కుమార్ కి వంగి పోయిన పోల్స్ వివరాలు చెబుతూ కొత్త పోల్స్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. అడిగిన వెంటనే నూతన పోల్స్ ఏర్పాటు చేసిన కార్పొరేటర్ గీతా కి చిలికానగర్ బస్తివాసులు ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, బాలేందర్, రాజ్ కుమార్ , నర్సింగ్ నేత, కుమార్ ,సంతోష్ ,నరేష్ ,శ్రీనివాస్, అంబికా తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు




-ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం, బాణసంచా పేల్చి మిఠాయిలు పంపిణీ






-ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో

ఉప్పల్, జూలై 18( అగ్రనేత ): ప్రభుత్వం 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచుకొని కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తీసుకున్న రుణమాఫి నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు.రైతు రుణమాఫీని దశల వారీగా రెండు లక్షల రుణమాఫీని ఆగష్టు నెలలోపే పూర్తి చేస్తామని ఇచ్చిన హామీని కచ్చితంగా నేరవేరుస్తారని అన్నారు. అదే విధంగా ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని రేవంత్ సర్కారు పూర్తి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ,తౌఫిక్ ,ఆగి రెడ్డి ,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,బజార్ జగన్నాథ్ గౌడ్ , జలీల్ పాషా ,డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ ,రఫీక్ ,విజయ్ ,రాజేష్ ముదిరాజ్ మహిళా కాంగ్రెస్ నాయకులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్ సి సెల్ ,బి సెల్ నాయకులు పాల్గొన్నారు

# దేవాలయాల వద్ద బోనాల పండగకు ఏర్పాటు చేయాలి

## -రెడ్డి గారి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో డీసీ ని కలిసిన బిజెపి నేతలు





ఉప్పల్, జూలై 18( అగ్రనేత ): ఉప్పల్ పోచమ్మ, మహంకాళ అమ్మ బోనాల పండుగ ను పురస్కరించుకొని గురువారం డివిజన్ అధ్యక్షులు రెడ్డిగారి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ ఆంజనే-యులు ని కలిసి డివిజన్లోని దేవాలయాల వద్ద సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఉప్పల్ డివిజన్లోని మాల్ మైసమ్మ, పోచమ్మ, మహంకాళి దేవాలయాల పరిసర పరిధిలో ఉన్న సమస్యలపై బోనాల ఉత్సవాల ఏర్పాట్లు పై చర్యలు తీసుకోవాలని డివిజన్ లో డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు అలాగే మట్టి కుప్పల విషయాల్లో కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు , స్పందించిన కమిషనర్ తగు చర్యలు తీసుకుని హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గౌరిగి కృష్ణ, మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్ , రావుల బాలకృష్ణ గౌడ్ ,ఎళ్లగొని ప్రకాష్ గౌడ్, తీగ విట్టల్ రావు, వర్కల రాజేందర్ గౌడ్, దువ్వల రమేష్ సోమేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈవెంట్ ఆడియోస్ అధినేత శ్రీను పుట్టినరోజు వేడుకలు






కాప్రా, జూలై 18( అగ్రనేత ): కాప్రా డాక్టర్ ఏ ఎస్ ఆర్ డివిజన్ శ్రీనగర్ కాలనీలో ప్రధాన రహదారిలోని ఈవెంట్ ఆడియోస్ అధినేత శ్రీను (చిన్న) పుట్టినరోజు వేడుకలకు తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి, సీనియర్ ఉద్యమ నాయకులు చిందం బాల నరసింహ లు పాల్గొని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాజేష్, వీరేష్, శశికాంత్,నవీన్,నాగరాజ్, అరవింద్, వేణు,నితిన్, అనిల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# దాడి చేసి తీవ్ర గాయపరిచిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 18 అగ్రనేత న్యూస్ రిపోర్టర్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నాగలిగిద్ద మండలం ఏస్గి గ్రామానికి చెందిన స్టేట్ నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్గా కొనసాగుతున్నారు బుధవారం నాడు రాత్రి వారి కారులో నారాయ-ణఖేడ్ నుండి వారి సొంత గ్రామానికి వెళుతుండగా గ్రామంలోని శరణప్ప ఇంటిముందు అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు రమేష్, కొడిగే సాయినాథ, కోడిగే నాగిశెట్టి మరియు ఇతరులు కలిసి రోడ్డుపై కారును అడ్డంగా నిలిపి కారులో ఉన్న అబ్దుల్ రహీం కారుపై రాళ్లతో దాడి చేసి కార్లో ఉన్న అబ్దుల్ రహీమ్ ను బయటకు లాగి కత్తులు, కర్రలు తీవ్రంగా గాయపరిచారని వీరిపై కఠిన చర్య తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు పోలీసులకు విజ్ఞప్తి చేశారు ఈ ముగ్గురిపై మరియు వారు అనుచరుల పై నాగలిగిద్ద పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు. కత్తులు రాళ్లతో దాడి చేసి గాయపరిచిన హత్యాయత్నం కేసు నమోదు చేయాలని పోలీసులకు జిల్లా ఎస్పీకి ప్రజా సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా భర్త పై దాడి చేస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న భార్య హీన బేగం సంఘటన స్థలానికి రాగ పై దుండగులు ముగ్గురు అసభ్యంగా ప్రవర్తించి చేతిపై కర్రలతో కొట్టారని ప్రజల సమస్యల కోసం పనిచేస్తున్న నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ స్టేట్ చైర్మన్ పై దాడి చేసి గాయపరచడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నట్లు నారాయ-ణఖేడ్ నియోజకవర్గంలోని ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు తగిన విధంగా ఆ ముగిరిపై కేసులు నమోదు చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమం చేపట్టవలసి ఉంటుందని వారు పేర్కొన్నారు.జిల్లాలోని ప్రజాసంఘాల నాయకులు తీవ్రంగా ఖండించాలని వారు పేర్కొన్నారు.

# తెలంగాణ రైతన్న చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాల్సిన రోజు.

-రైతు నేస్తం" 500 రైతు వేదిక సెంటర్లలోని రైతులతో మాట్లాడనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
-రైతన్న రుణం తీర్చుకునే శుభతరుణం ఇది
-ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సగర్వంగా సంబురం చేయాల్సిన సందర్భం ఇది.
-హస్తంబంధవులంతా అన్నదాత బాంధవులై జరపాల్సిన పండుగ రైతు రుణమాఫీ పథకం

ఆర్మూర్ జూలై 18 అగ్రనేత ప్రతినిధి, లిక్కీ శ్రావణ్ : ఆర్మూర్ పట్టణంలో పెర్కిట్ చౌరస్తా నుండి ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఆర్మూర్ ఎంపీడీవో ఆఫీస్ వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా ర్యాలీ తీస్తూ సంబరాలు.. చేసుకుంటూ, ప్రభుత్వం 2 లక్షల రూ-పాయలరైతురుణమాఫీ చేస్తున్న సందర్భంగా బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకోవడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్మూర్ వచ్చినప్పుడు అంబేద్కర్ చౌరస్తాలో సిద్దులగుట్ట సాక్షిగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన విధంగానే ఈరోజు రుణమాఫీకి సంబంధించిన రైతుల ఖాతాలోకి డబ్బులు వేయడం జరిగిందని దీనికి ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డికిధన్యవాదాలు తెలియజేయడం జరిగిందని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ వన్నెల్ దేవి అయ్యప్ప శ్రీనివాస్ఆర్మూర్ మాజి మున్సిపల్ వైస్ చైర్మన్ షైక్ మున్నా, ఆర్మూరు




మాజీ మున్సిపల్ చైర్మన్ పండిత్ పవన్ మాజీ డిసిసిబి డైరెక్టర్ పత్తిపురు శ్రావణ్ రెడ్డి ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిబాబా గౌడ్ ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నారెడ్డి జాంబీ హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ గోర్థ దేవేందర్ ,మాజి మున్సిపల్ వైస్ చైర్మన్ లింగా గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఫతేపూర్ పోచన్న ఆర్మూర్ కౌన్సిలర్లు మరియు మాజీ ఎంపీటీసీలుమాజీసర్పంచులు సొసైటీ చైర్మన్లు సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు

# అక్రమ కేసులపై న్యాయపోరాటం చేస్తాం

**జర్నలిస్టులను వేధిస్తే సహించం**
**గూడూరు జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ**

గూడూరు, అగ్రనేత: విలేకరులపై నమోదైన అక్రమ కేసులపై న్యాయ



పోరాటం చేస్తామని, జర్నలిస్టులను వేధిస్తే సహించేది లేదని జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మీజూరు మల్లికార్జున రావు, కన్వీనర్ జీ. బాబూ మోహన్ దాస్ లు తెలిపారు. గురువారం గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం తాళమ్మ దేవస్థానం ఆవరణంలో జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ కు అనుబంధంగా జాయింట్ యాక్షన్ కమిటీని ఎన్నుకున్నారు. ఇటీవల కాలంలో గూడూరు ప్రింట్ మీడియా అసోసియేషన్ సభ్యులను లక్ష్యంగా చేసుకుని కొందరు తప్పుడు కేసులు పెట్టించడం, సోషల్ మీడియా ద్వారా వేధించడం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జేఏసీ చైర్మన్ మీజూరు మల్లి కార్జున్ రావు మాట్లాడుతూ గూడూరు ప్రింట్ మీడియా అసోసియేషన్ లోని జర్నలిస్టులపై కొందరు ముఠాగా ఏర్పడి అక్రమ కేసులు పెట్టించడం, వేధించడాన్ని తీవ్రంగా ఖండించారు. అటువంటి వ్యక్తులను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. వారి దుశ్చర్యలతో పోలీసులు పెట్టిన అక్రమ కేసులపై న్యాయపోరాటం సాగిస్తామన్నారు. అధికారులు జర్నలిస్టులపై తప్పుదారిపట్టించి అసత్య ఫిర్యాదులు చేసేవారి పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రింట్ మీడియా విలేకరులు ప్రజలకు ప్రభుత్వానికి నడుమ వారధులుగా ఉంటూ నిజాయితీగా విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. జర్నలిస్టులపై కుట్రలు పన్నుతున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ కేసులు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ జీ. బాబుమోహన్ దాస్ మాట్లాడుతూ కొంతకాలంగా గూడూరు జర్నలిస్టులపై అసత్య ప్రచారాలు చేయడం నకిలీ విలేకరుల ముఠాకు పరిపాటిగా మారిందన్నారు. ప్రజా సంఘాల పేరుతో, జర్నలిజం ముసుగులో సీనియర్ జర్నలిస్టులను వేధించడం, కేసులు పెట్టించడాన్ని జాయింట్ యాక్షన్ కమిటీ తీవ్రంగా పరిగణనలోకి తీసుకుని స్పందిస్తుందన్నారు. సీనియర్ జర్నలిస్టులపై ఆగడాలను నియంత్రించడం కోసం న్యాయపోరాటమే లక్ష్యంగా జాయింట్ యాక్షన్ కమిటీ పనిచేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ జమాలుల్లా, ఉడతా శరత్ యాదవ్, గౌరవ సలహాదారులు మనోహర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బాలకృష్ణ గౌడ్, జాయింట్ సెక్రటరీ తిరుమలశెట్టి భవానీ, సహాయ కార్యదర్శి తులసీరాజు, కార్యవర్గ సభ్యులు ప్రసాద్, శశి, కిషోర్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు. గూడూరు జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ కార్యవర్గం గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అనుబంధంగా గూడూరు జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీ కన్వీనర్ గా జీ. బాబుమోహన్ దాస్, చైర్మన్ గా మీజూరు మల్లికార్జున రావు, సభ్యులుగా అనిల్ కుమార్ (నాని), నన్నూరు లక్ష్మణ్, డీ. కృపానిధిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ప్రజా ప్రభుత్వంలోనే రైతు సంక్షేమం



**-రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుంది**
**-నియోజకవర్గం ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్, జూలై 18( అగ్రనేత ):** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం సాధ్యమని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కె దక్కుతుందని తెలిపారు. రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ చేయడానికి హర్షిస్తూ పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్లో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున భాణసంచా పేల్చారు. 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్ గాంధీ రైతులకు రూ. 2లక్షలు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా కేసీర్ రూ. 28 వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారని గుర్తు చేశారు. ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఆనాడు సోనియమ్మ తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు. పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియా గాంధీ ఆనాడు సాహసోపేత నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆగస్టు లో రూ. 2లక్షల వరకు రైతుల రుణమాఫీ చేసి ప్రతీ రైతును రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రుణమాఫీ పేరుతో కేసీఆర్ లాగా మాటలు చెప్పి రైతులను సీఎం రేవంత్ రెడ్డి మభ్యపెట్టలేదన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తౌఫిక్ ,ఆగి రెడ్డి ,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,బజార్ జగన్నాథ్ గౌడ్ ,గిరిబాబు ,జలీల్ పాషా ,ఆగం రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు,బాకారం లక్ష్మణ్ ,రఫీక్ ,విజయ్ ,రాజేష్ ముదిరాజ్ ,ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ ,లూకాస్ ,బొక్క సురేష్ ,ఈగ అంజి , దేవి రెడ్డి ,నామ్ రాజ్ రెడ్డి ,మంచాల రఘు ,భాస్కర్ రెడ్డి ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,నల్లవెలి మహేష్ ముదిరాజ్ ,సందీప్ ,అలీమ్ ,మంద మురళి ,సుంకు శేఖర్ రెడ్డి ,బజార్ నవీన్ గౌడ్ ,తోకటి రాజ్ ,బాకారం అరుణ్ ,సి డి వెంకట్ ,ప్రశాంత్ రెడ్డి ,జనగామ రామకృష్ణ ,మధుసూదన్ రెడ్డి ,ఈగ రాజేష్ ,పాస్తం శ్రీరాములు ,సత్యనారాయణ ,సతీష్ గౌడ్ ,షాగా శ్రీధర్ ,అంజయ్య ,గౌరిగ మహేష్ ,గీత ,వెంకటేష్ గుప్తా ,అశోక్ ,సచిన్ ,బూత్కూరి రాజ్ ,భాస్కర్ ,అలుగుల అనిల్ ,ఆఫ్జాల్ ,సత్యం ,అమర్ ,మీనం పల్లి కిషోర్ ,రాజేందర్ రెడ్డి అస్లాం ,రంగుల శేఖర్ మహిళా కాంగ్రెస్



నాయకులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్ సి సెల్ ,బి సెల్



నాయకులు పాల్గొన్నారు

# ఓయూలో నిరుద్యోగ విద్యార్థి రౌండ్ టేబుల్ సమావేశం




-సమావేశంలో పాల్గొన్న ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

ఆర్మూర్ జులై 18 అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్ :నిజామాబాద్ జిల్లా తెలంగాణ ఉద్యమం ఉస్మానియా యూనివర్సిటీ నుండి ప్రారంభం అయిన తర్వాత తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమం ఉవ్వేతున్న ఎగిసింది ఇప్పుడు నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం మళ్లీ ఓయూ నుండి మళ్ళీ ఉద్యమం చేస్తుంది అని ఓయూ లో నిర్వహించిన నిరుద్యోగ విద్యార్థి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అన్నారు, విద్యార్థుల జీవితాలతో చెలగాటం వద్దు అని మెగా డిఎస్సీ, గ్రూప్ ఉద్యోగాలు పెంచి జాబ్ క్యాలెండర్ వెంటానే విడుదల చేయాలని చదువుకునే విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వేల కోట్ల బడ్జెట్ విద్య పై పెట్టిన కింది స్థాయిలో అమలు కావడం లేదు అని ప్రభుత్వం కేవలం కమిషన్ల కోసం మా-త్రమే నిధులు వెచ్చిస్తున్నారు అని యువత కి ఉపాధి చూపే బాధ్యత ప్రభుత్వం కు ఉంది అని ఎమ్మెల్యే అన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ఆర్మూర్ జూలై 18 అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్ :ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ బైపాస్ రోడ్డు నుండి మామిడిపల్లి ఎంపీడీవో ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ లో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరు వినయ్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా ఆర్మూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించామని, ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నామని తెలపడం జరిగింది




# తెలంగాణ రైతు ముద్దుబిడ్డ కు అండగా రుణమాఫీ సంక్షేమ పథకం మండల అధ్యక్షులు మాణిక్ రావు పటేల్

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 18 అగ్రనేత న్యూస్ రిపోర్టర్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నాగల్గిద్దా మండల్ మావినెల్లి గ్రామ రైతు వేదికల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతులకు 2 లక్షల రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో 1 లక్ష వరు ఈరోజు చేపట్టడం జరిగింది కనుక సీఎం రేవంత్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమర్ షేట్కార్, నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నాగల్గిద్ది మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్ ఆధ్వర్యంలో నాగల్గిద్దా మండల్ మావినెల్లి గ్రామంలో రైతు వేదికలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో %జూఖుఎం% వైస్ అంజిరెడ్డి,మాజీ జడ్పీటీసీ రూప్ షింగ్,మాజీ సర్పంచ్ బస్వారాజ్,మాజీ ఎంపీటీసీ పండరినాథ్, మాజీ సర్పంచ్ గుండెరావు, నారాయణజాదవ్ , మనోహర్ పటేల్, హన్మంత్ , మాజీ సర్పంచ్ శాంతయ్య స్వామి, మాజీ సర్పంచ్ అనిల్, మాజీ ఎంపీటీసీ



నర్సప్ప,నర్సింగ్ రావు పటేల్,సంతోష్ పటేల్, గణపతి రావు పటేల్,విట్టల్ రెడ్డి, దేవారెడ్డ్, సోపాన్ రావు పటేల్, సచిన్ పటేల్, అబ్రెస్,రావణ్, మారుతీ సుభాష్, రాన్సు నాయక్, శంకర్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ

అగ్రనేత, (గూడూరు ): గూడూరు రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో విందూరు రోడ్ మదురెడ్డి కాలనిలోని పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఎస్వీ రత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, రొటేరియన్ శ్రీకంటి రామ్మోహన్ రావు దాతృత్వంతోవారి తల్లి జయంతినీ పు-రస్కరించుకొని. పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ .కార్యక్రమంలో సీనియర్ రొటీరియన్స్. శ్రీకంటి రామ్మోహనరావు ,ఎల్లసిరి గోపాల్ రెడ్డి , క్లబ్ అధ్యక్షులు. నాసిన నాగులు, రొటరియన్స్ సనత్ రెడ్డి బండి ధనంజయ రెడ్డి రాఘవరెడ్డి . బొమ్మిడి శ్రీనివాసులు బలరామి రెడ్డి మందపాటి వాసు. సెక్రెటరీ గిరిబాబు తదితరులు పాల్గోన్నారు.




# నేటి విద్యార్థులే రేపటి పాలకులు

**-విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు ఉండాలి**
**-నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్**



గూడూరు – అగ్రనేత : విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని, నేటి విద్యార్థులే రేపటి పాలకులుగా ఎదగాలని గూడూరు నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం గూడూరు పట్టణంలో శ్రీ షిరిడి సాయి నగర్ లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థి నాయకులను ఎన్నుకునేందుకు సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు గురుప్రసాద్ ,దామోదర్ ల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపాల్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య ప్రాధాన్యం వివరిస్తూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు సరైన ఉత్తమనాయకులను ఎన్నుకోవడంవల్ల వారి ద్వారా ఉత్తమ అభివృద్ధి ఎలా ఉంటుందోనని తెలుస్తుందన్నారు. విద్యార్థులలో ఉత్తమ నాయకులుగా ఎన్నుకొనే విధంగా విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకొనేలా ప్రోత్సహించారు ఏ జీ ఎం గురవయ్య మాట్లాడుతూ నేటిబాలలే రేపటి పౌరులగా అలాగే నేటి విద్యార్థులే భావి భారత తీర్చిదిద్దబడుతారని, భవిష్యత్తులో దేశ నాయకులను ఎన్నుకొనేందుకు అవగాహనను నారాయణవిద్యాసంస్థలు కల్పిస్తా-యని ఆయన తెలియచేసారు. వారి ప్రోత్సాహంతో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఓటుహక్కును వినియోగించుకొని నచ్చిన నాయకులను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ కో ఆర్డినేటర్ రఘురాం , ఏ ఓపద్మయ్య ఈ కిడ్స్ కో ఆర్డినటర్ పుష్ప, అకడమిక్ డీన్ భవాని, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి కమిషనర్ కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్




అగ్రనేత రిపోర్టర్ మల్కాజిగిరి : మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరియు రాజశ-ేఖర్ రెడ్డి బల్దియా కార్యాలయం కమిషనర్ అమ్రపాలిని నియోజకవర్గ సమస్యల మీద మరియు పెండింగ్ పనులను పూర్తి , కొత్తగా జరగాల్సిన అభివృద్ధి పనుల ప్రతిపాదనలు ఇస్తూ, అక్రమ నిర్మాణాలను అరికట్టాలని లేకపోతె డ్రైనేజీ వ్యవస్థ పూర్తి పనికిరాకుండాపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని, అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి జగదీష్ గౌడ్, మేకల రాము యాదవ్, అమీనిద్దీన్, నరేందర్, సురేష్ తదితరులున్నారు

# రాయల చంద్రశేఖర్ మృతికి పొంగులేటి సంతాపం

కూసుమంచి అగ్రనేత : ఖమ్మం సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ సీనియర్ నేత రాయల చంద్రశేఖర్ అకాల మరణం పట్ల తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రజా ఉద్యమాల కోసం నిరంతరం పోరాటం చేసిన కమ్యూనిస్ట్ గా రాయల చంద్రశేఖర్ తనదైన ముద్ర వేశారన్నారు. చంద్రశేఖర్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నట్లు పొంగులేటి పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించినట్లు తెలిపారు.



# ఫోన్లో వచ్చే మెసేజ్ లు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి స్థానిక ఎస్ఐ వెంకట్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 18 అగ్రనేత న్యూస్ రిపోర్టర్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో సిర్గాపూర్ మండల పరిధిలోని స్థానిక పోలీస్ కార్యాలయంలో ఎస్ఐ వెంకట్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.అనంతరం ఎస్ఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యంలో కొందరు సైబర్ నేరస్తులు కొత్త ఎత్తుగడ తో బ్యాంకు పేరిట వాట్సాప్ యాప్ లో బ్యాంకులోగోతో ఎంపికై ఫైల్స్ పంపిస్తున్నందున రైతు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.ఎవరైనా సైబర్ నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా ఎ1930 కు కాల్ చెయ్యండి లేదా www.cybercrime.gov.in లో రిపోర్ట్ చెయ్యాలని ఎస్ఐ వెంకట్ రెడ్డి సూచించారు.



# దుస్తులు పంపిణీ చేసిన గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయలనాగేశ్వరరావు



ఖమ్మం అగ్రనేత: ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయంలో పనిచేస్తున్న వారికి దుస్తులు పంపిణీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు. రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వ-రరావు గారు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పని చేస-్తున్న పని వారికి దుస్తులు పంపిణీ చేశారు.ఎంతో కాలంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పని చేస్తున్న వారు రాయల గారిని ఆప్యాయంగా పలుకరించే వారు.చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత నాగేశ్వరరావు గారు వారికి దుస్తులు అందించడం తో వారు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, మైనారిటీ సెల్ అధ్యక్షులు హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# రాయల చంద్రశేఖర్ కు విప్లవ జోహార్లు

కూసుమంచి అగ్రనేత : సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్, కామ్రేడ్ రాయల చంద్రశేఖరు కు విప్లవ జోహార్లు. పోటు రంగారావు సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ (ప్రజాపంథా) కేంద్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మన్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కా॥ రాయల చంద్రశేఖర్ 16.7.2024 రాత్రి అకాల మరణం ఎంతో విషాదకరమైనది. ఆయన మరణం పార్టీకి, కుటుంబానికి చాలా నష్టకరమైనది. తాత్కాలిక ఆవేశానికి గురై మరణించటం చాలా బాధాకరమైనది. ఈ మరణానికి బలమైన కారణాలు ఏమీలేవు. కమ్యూనిస్టులు చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొని పోరాడాలి. కానీ, ఇలా ఆవేశానికి గురై మరణించడం ఎంతో విషాదకరమైనది.ఈ సందర్భంగా సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ... కా॥ చంద్రశేఖర్ విద్యార్థి దశలో విప్లవోద్యమంలోకి వచ్చాడు. ఆరంభంలో పీడీఎసు నాయకుడిగా పనిచేశాడు. ఖమ్మం ఎస్ఆర్ %ఆ% బీజీఎన్ఆర్ కళాశాలలో విద్యార్థి సంఘ ప్యానల్లో జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యాడు. ఆ తరువాత 1975లో విప్లవోద్యమంలో రహస్య కార్యకర్తగా పనిచేశాడు. మణుగూరు, అశ్వాపురం, సత్తుపల్లి ప్రాంతాలలో దళాలలో పనిచేశాడు. ఎమర్జెన్సీ ప్రాంతాలలో అనేక ఎన్ కౌంటర్ల నుంచి కూడా తప్పుకుని, విప్లవోద్యమ నిర్మాణానికి పూనుకున్నాడు. ఆ త-రువాత రైతు - కూలీ సంఘం నాయకుడిగా ఖమ్మం జిల్లా మైదానంలో, ఉమ్మడి వరంగల్ జిల్లాలో, ఇల్లందు ప్రాంతంలో ఉ ద్యమ నిర్మాణానికి పూనుకున్నాడు. పార్టీ పత్రికా నిర్వహణలో కూడా ఉన్నారు. హైదరాబాద్లో కూడా తన కార్యకలాపాలు కొంతకాలంపాటు కొనసాగించాడు. ఎ.పి. రైతు కూలీ సంఘం ఉపాధ్యక్షుడిగా పనిచేశాడు. ప్రస్తుతం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశాడు. అలానే రైతాంగ ఉద్యమ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం.) ఆలిండియా జనరల్ కౌన్సిల్ మెంబర్, తెలంగాణా రాష్ట్ర కన్వీనర్గా పనిచేశాడు.ఆయన సోదరుడు కా॥ రాయల సుభాష్ చంద్ర బోస్ (రవన్న) అనుచరుడిగా ప్రజాపంథా రాజకీయాలను అనుసరించాడు. మితవాద, అతివాద ధోరణులను, అవకాశవాద ధోరణులను వ్యతిరేకించాడు. ఇల్లందు ఏరియాలో ప్రజా ప్రతిఘటన, ఇతర గ్రూపులు చేస్తున్న దాడులను తిప్పికొట్టడానికి పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ఇల్లందు దళాల ఏరియా పొలిటికల్ ఇన్చార్జీగా పనిచేశారు. ఆ తరువాత ఉద్యమ క్రమంలో తాను అనేక సమస్యలను ఎదుర్కొన్నా, దృఢంగా నిలబడ్డాడు. తాను నమ్మిన ప్రజాపంథా రాజకీయాల వెనుక నిలబడ్డాడు. కా॥ చంద్రశే-




ఖర్ నలుగురితో కలివిడిగా వుండే వ్యక్తి నవ్వుతూ పలకరించే మనిషి %-% తాను, తాన కుటుంబం మొత్తం విప్లవ రాజకీయాలలో దృఢంగా నిలిచిన వారు - అనేక ఆర్థిక, రాజకీయ సమస్యలను ఎదుర్కొన్నా, మొక్కవోని దీక్షతో నిలబడ్డారు. అంతటి ధృడమైన మనిషి ఇలా అకాల మరణం చెందడం, తీవ్ర బాధాకరమైనది. సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కమిటీ, కేంద్ర కమిటీ కా॥ చంద్రశేఖర్కు విప్లవ జోహార్లు అర్పిస్తున్నది. పిండిప్రోలు లో సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వ-రరావు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో పాల్గొన్న నాయకుల సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర నాయకులు కె.జి. రామచందర్, కెచ్చేల రంగయ్య,కె. రమ, జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎంఎల్ఏ కునంనేని సాంబశివరావు, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర నాయకులు సాధినేని వేంకటేశ్వర రావు, పోటు సూర్యం,వేములపల్లి వెంకటరామయ్య గోవర్ధన్ మధు సంధ్య ఝాన్సీ దుర్గాప్రసాద్ కాంగ్రెస్ నాయకులు గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు బెల్లం శ్రీనివాస్ మాస్ లైన్ నాయకులు కమ్మ కోటి నాగేశ్వరావు, హన్మేశ్, ఎస్ ఎల్ పద్మ, అశోక్, తిమ్మిడి హనుమంతరావు, బందెల వెంకయ్య, ఎస్ వెంకటేశ్వర్లు, రాయల రవికుమార్, కోలేటి నాగేశ్వర్ రావు, శోభ, శిరోమణి, చంద్ర అరుణ, ఝాన్సీ, సి. వై. పుల్లయ్య, జి. రామయ్య, కె.శ్రీను ఆరంపల పులిగుజ్జు వెంకటస్వామి. ఎడ్లపల్లి నవీన్ గోకినపల్లి సరోజిని .తదితులు పాల్గొన్నారు.

# వంద పడకల హాస్పిటల్ ఇక్కడే నిర్మించాలి



కూసుమంచి అగ్రనేత:తిరుమలయపాలెం మండల కేంద్రంలో మంజూరైన వంద పడకల హాస్పటల్ ను ఇక్కడే నిర్మించాలి అఖిలపక్ష నాయకుల డిమాండ్ తిరుమలయపాలెం మండలానికి గత ప్రభుత్వం 100 పడకల ఆసుపత్రిని నిర్మించాలని జీవో తయారుచేసి పంపడం జరిగింది. ఆసుపత్రిని మండల కేంద్రంలోని కేంద్రంలోని కొనసాగించాలని కోరుతూ అఖిలపక్ష నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్ చేశారు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో 2023లో ఆగస్టులో వంద పడకల హాస్పిటల్ కావాలని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో అనేక ఆందోళన నిర్మించడం జరిగింది. అప్పుడున్నటువంటి ప్రభుత్వం 100 పడకల హాస్పిటల్ మంజూరు చేస్తూ 26 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది కానీ ఇంతవరకు ఆస్పటల్ పనులు ప్రారంభించకపోగా డిప్యూటేషన్ పైన డాక్టర్లు మిగతా స్టాపు వైద్యం చేస్తున్నారు.పనులు ప్రారంభించకపోగా ఇప్పుడు ఈ వంద పడకల హాస్పిటల్ ను కూస-ుమంచి మండలానికి తరలించాలని ప్రభుత్వ ఆలోచన చేయటాన్ని విరమించుకోవాలని సిపిఎం, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ తెలుగుదేశం సిపిఐ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో కొమ్ము శ్రీను,గొర్రెపాటి రమేష్, చింతిరాల నాగభూషణం లు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత అభివృద్ధికి ఆమడ దూరంలో యున్న మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయకపోగా కనీసం ఉన్న హాస్పిటల్లో వేరే చోటికి తరలించాలని ఆలోచన చేయటం అన్యాయమని ఇప్పటికైనా పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు జోక్యం చేసుకొని వంద పడకల హాస్పటల్ మంజూరైన చోటానే పనులను ప్రారంభించాలని వారు అన్నారు. హాస్పటల్ ను తరలించే ఆలోచన విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల ప్రజలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమానికి సిపిఎం సీనియర్ నాయకుడు ఎస్ డి జియావుద్దీన్ అధ్యక్ష వహించారు యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చింతిరాల నాగభూషణం సిపిఐ నాయకులు చీమ రామకృష్ణ తెలుగుదేశం నాయకులు నామ ప్రసాద్ ప్రజా పొంద మండల కార్యదర్శి సోమనబోయిన వెంకటేశ్వర్లు గొర్రెపాటి వీరస్వామి బింగి రమేష్ తుళ్లూరు నాగేశ్వరావు ఐద్వా నాయకురాలు దొండేటి సుగుణమ్మ ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే షబ్బీర్ పేరాల శ్రీకాంత్ కెవిపిఎస్ మండల నాయకుడు లక్ష్మీనారాయణ కొమ్ము నాగేశ్వరరావు కొలిచలం స్వామి వెంకటేష్ రాములు తదితరులు పాల్గొన్నారు

# శభాష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్యసభ సభ్యురాలు ఎన్నికల చౌదరి

అగ్రనేత ఖమ్మం : ఈ రోజు కేంద్ర మాజీ మంత్రివర్యులు ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి గారు గౌరవ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ రామసహాయం రఘురామ్ రెడ్డి గారితో కలిసి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో నిర్వహించిన మీడియా సమావేశం లో పాల్గొన్నారు, ఈ సందర్భంగా శ్రీమతి రేణుకా చౌదరి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఒక్క ఒక్క హామీని నెరవేరుస్తూ ప్రజా రంజక పాలన కొనసాగిస్తున్నారని అందులో భాగం గా రైతు రుణమాఫీ కింద ఈ రోజు 7000 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసి రైతుల కండ్లల్లో ఆనందం చూశారని, పది సంవత్సరాల తరువాత రాష్ట్రము లో కాంగ్రెస్ మార్క్ ప్రజారంజక పాలన మొదలయింది అని అన్నారు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు సోదరులు రఘురామ్ రెడ్డి గారితో కలిసి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చి జిల్లా ను అభివృద్ధి పదం లో నడిపిస్తామని, ఇంకా తెలంగాణ లో %దీ=ూ% ది ముగిసిన అధ్యాయమేనని, త్వరలో కెసిఆర్ %దీ=ూ% లో విలీనం చేసిన అతిసేయోక్తి లేదన, అన్ని వర్గాల ప్రజలతో పాటు జర్నలిస్ట్ లకు కూడా పంగనామా పెట్టిన కెసిఆర్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత లేదు అన్నారు, ఈ కార్యక్రమం లో వైరా %ఎశ్రీఖ% రాందాస్ నాయక్, సత్తుపల్లి %ఎశ్రీఖ% మట్టా రాగమయి,



అశ్వారావుపేట %ఎశ్రీఖ% జారే ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

# రైతన్నల రుణమాఫీ సంబరాల్లో పాల్గొననున్న ఎంపీలు రఘురాం రెడ్డి, రేణుకాచౌదరి



మధ్యాహ్నం 2గంటలకు పాలేరు నుంచి కూసుమంచి వరకు ట్రాక్టర్ ర్యాలీ

ఖమ్మం: రైతుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ.. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ ఇచ్చిన హామీని అమలు చేస్తూ రూ.లక్ష రుణమాఫీని ఆచరిస్తున్న సందర్భాన్ని హర్షిస్తూ గురువారం పాలేరు నియోజకవర్గవ్యాప్తంగా సంబరాలు జరపనున్నారు. ఇందులో భాగంగా కూసుమంచి మండలంలో జరిగే కర్షకుల పండుగకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి హాజరుకానున్నారు. మధ్యాహ్నం 2గంటలకు పాలేరు నుంచి కూస-ుమంచి వరకు ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొంటారు. ఈ దశాబ్ద కాలంలో రైతులకు లభించిన అతిపెద్ద ఊరటను పురస్కరించుకుని..ప్రదర్శనగా ముందుకు సాగనున్నారు. సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రితో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కు కూసుమంచిలోని రైతు వేదిక వద్ద లబ్ధిదారులు, రైతులతో పాల్గొననున్నారు. మండలంలోని రు-ణమాఫీ లబ్ధిదారులు, రైతులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టూర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో కోరారు.

# ఆదర్శ పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



ఆర్మూర్ జూలై 18 అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్ :నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి లో గల తెలంగాణ ఆదర్శపాఠశాల లో పోలీస్ శాఖ కమ్యూనిటీ పోలీసింగ్, జక్రాన్ పల్లి" పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో, విద్యార్థులకు, 'సైబర్ నేరాలపై', 'గంజాయి మరియు మత్తు పదార్థాలు' వాడకం నిరోధించడం, 'ట్రాఫిక్ నిబంధనల' పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సులో భాగంగా పాటలు, నాటకాలు, టెలిఫిలిమ్ ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. తిరుపతి , మరియు ఏ.ఎస్.ఐ. సుశీల్ కుమార్ , అదేవిధంగా, పోలీస్ కళా బృందం వారు, మరియు కళాశాల ప్రిన్సిపాల్ రాజేష్ రెడ్డి , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామం నుంచి పోన్నెకల్లు గ్రామంలోని రైతు వేదిక వరకు రైతు రుణమాఫీ సందర్భంగా నిర్వహించిన ట్రాక్టర్ ర్యాలీలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు పాల్గొన్నారు,వీడియో కాన్ఫరెన్స్ కి హాజరై,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రెవెన్యూ శాఖ మంత్రి పోంగులేటి శ్రీనివాస రెడ్డి గార్ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు, టపాసులు కాల్చి ఘనంగా సంబరాలు నిర్వహించారు...అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ది రైతు పక్షపాత ప్రభుత్వమని,రైతుల కళ్లల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.. మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రూ.2 లక్షల రుణమాఫీ చేయడం పై హార్షం వ్యక్తం చేశ-ారు..రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏక కాలంలో రెండు లక్షల రూపాయలు రైతు రుణామాఫి కి కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుందన్నారు..

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటం పోలాభిషేకం చేసిన మల్కాజ్గిరి కాంగ్రెస్ నాయకులు



అగ్రనేత రిపోర్టర్ మల్కాజిగిరి : రైతు రుణమాఫీ పథకాన్ని అమలుచేస్తున్న సందర్భంగా ఈరోజు మల్కాజిగిరి చౌరస్తాలో మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం టపాకాయలు పేల్చి సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో జీవన్ రెడ్డి, బి కే శ్రీనివాస్, సంతోష్ రాందాస్, కొండ గౌడ్, నరేందర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, ఉమేష్ సింగ్, వైనాల ప్రవీణ్, పంజా శ్రీనివాస్ యాదవ్, వినోద్ యాదవ్, ఉమేష్ సింగ్, యూత్ అధ్యక్షుడు జీడీ చరణ్ జిత్ గౌడ్, సనాది శంకర్, సురేష్ సింగ్, కన్నే మాల నాగరాజు, సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, బ్రహ్మయ్య, చెన్నరెడ్డి, రొజా రమణి, లత, మైముదా బేగం, శారదా, కనకలక్ష్మి, మంద భాస్కర్, మెహిన్, శంకర్ రావు, భాగ్యరాణి, యాదగిరి ఇస్త్రారి, హరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.co